ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 53 | శుక్రవారం 21-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

### కలసి పోరాడుదామని భట్టి పిలుపు



**తిరువనంతపురం,ఫిబ్రవరి20:** యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.

# కొలువుతీరిన బీజేపీ ప్రభుత్వం

### ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా.. మంత్రులుగా ఆరుగురి ప్రమాణం

### తొలి క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

### ఢిల్లీలో 'ఆయుష్మాన్ భారత్' అమలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20:** ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం కొలువుతీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం చేశారు. గురువారం మధ్యాహ్నం ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో వేలాది మంది కార్యకర్తల సమక్షంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా మం త్రివర్గ ప్రమాణాలు చేయించారు. మంత్రులుగా ప్రమాణం చేసిన వారిలో పర్వేశ్ వర్మ, మంజిందర్ సింగ్ సిర్సా, కపిల్ మిశ్రా, ఆశిశ్ సూద్, రవీందర్ ఇంద్రజ్ సింగ్, పంకజ్ సింగ్ ఉన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రు లు, బీజేపీ సీఎంలు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎం లు, డిప్యూటీ సీఎంలు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. మంత్రివర్గ ప్రమాణం తర్వాత ఢిల్లీలోని ఓ ప్రముఖ హోటల్‌లో ఎన్డీయే నేతలకు లంచ్ ఏర్పాటు చేశారు. అనంతరం ఎన్డీయే నేతల ను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. రానున్న రెండేళ్లలో జరగబోయే ఎన్నికల్లో విపక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఆ తర్వాత సచివాలయంలో రేఖా గుప్తా సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఢిల్లీ యమునా నదీ తీరంలోని వాసుదేవ్ ఘాట్ వద్ద నిర్వహించిన హారతి కార్యక్రమంలో కొత్త మంత్రివర్గం పాల్గొంది.

ఆ తర్వాత సచివాలయంలో జరిగిన తొలి క్యాబినెట్ భేటీలో రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే ఆప్ సర్కారు పదేళ్ల పాలనపై కాగ్ నివేదికను ప్రవేశపెట్టాలని నిర్ణయించామన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఢిల్లీలో అమలు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.

**ఎవరెవరికి ఏ పదవులు?**

ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఆర్థిక, విజిలెన్స్ శాఖలతో పాటు, మహిళా, శిశు సంక్షేమ, సాధారణ పరిపాలన శాఖలు తన వద్దే ఉంచుకున్నారు. పర్వేశ్ వర్మకు ప్రజాపనులు, జలవనరులు, వ్యవసాయ శా ఖలు కేటాయించారు. ఆశిశ్ సూద్‌కు హోం, విద్య, పట్టణాభివృద్ధి శాఖలను కేటాయించారు. మంజింద ర్ సింగ్ సిర్సాకు పరిశ్రమలు, పర్యావరణ శాఖలు, కపిల్ మిశ్రాకు న్యాయ, పర్యాటక శాఖలను, పంకజ్ కుమార్ సింగ్‌కు ఆరోగ్యశాఖ, రవీందర్ ఇంద్రజ్ సిం గ్‌కు సామాజిక సంక్షేమ శాఖలను కేటాయించారు.

**వికసిత్ ఢిల్లీ కోసం ఉద్యమం: రేఖ**

ఇంటినుంచి బయలుదేరినప్పుడు సీఎం అవుతానని తనకు తెలియదని రేఖా గుప్తా వెల్లడించారు. తన పేరును పర్వేశ్ వర్మ ప్రతిపాదించేదాకా తనకు తెలియదన్నారు. ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని, వికసిత్ ఢిల్లీ కోసం ఉద్యమ తరహాలో శ్రమిస్తామన్నారు. కేజ్రీవాల్ హయాంలో నిర్మించిన శీశ్‌మహల్(అద్దాల మేడ)ను మ్యూజియంగా మారుస్తామన్నారు.

**అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా**

ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా ఎంపికయ్యారు. ఎన్నికల్లో ఆయన రోహిణి నియోజకవర్గం నుంచి గెలిచారు. 2015లో నాటి ఆప్ ఎమ్మెల్యే అల్కాలాంబాపై ఎమ్మెల్యే ఓపీ శర్మ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో సభలో కలకలం రేగింది. సభలో చేపట్టిన ఆందోళనల్లో పాల్గొన్నారంటూ విజేందర్ గుప్తాను నాటి స్పీకర్ సస్పెండ్ చేశారు. అయితే బయటకు వెళ్లేందుకు నిరాకరించడంతో ఆయన్ను మార్షల్స్ సభ బయటకు తీసుకెళ్లారు. పదేళ్ల విజేందర్ గుప్తా స్పీకర్‌గా ఎంపికయ్యారు.

## కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

### కెసిఆర్ ఇంకా పగటి కలలుకంటున్నాడు: పిసిసి చీఫ్




**నిజామాబాద్,ఫిబ్రవరి20:** కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిపోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తాలేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. 'ఫామ్ హౌజ్‌లో విశ్రాంతి తీసుకునే కేసీఆర్‌కు,అభివృద్ధిని పరుగులెత్తించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలికేంటని' అంటూ మండిపడ్డారు. ప్రజలు తమ వెంటే ఉన్నప్పుడు, కాంగ్రెస్ బలంగా కొనసాగుతున్న సమయంలో, గ్రాఫ్ తగ్గిపోతుందన్న అభిప్రాయం అసత్యమని ఖండించారు. ఫామ్ హౌజ్‌లో కూర్చొని పెన్ను, పేపర్ తీసుకుని గ్రాఫ్ గీస్తే, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తగ్గిపోతుందా? అంటూ కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని, ఏడాదిలో 56,000 ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ సహా పలు కీలక హామీలను అమలు చేసినట్లు వివరించారు.

## లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20:**

హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్‌పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది. ఒరాష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

# జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్‌కార్డ్)తో సమావేశం**

**మాదక ద్రవ్యాల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి**

**గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి**

**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫిబ్రవరి. 20.** జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సి లోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, స్థానిక సంస్థల, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారీ లతో కలిసి సంబంధింత అధికారులతో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్‌కార్డ్)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు పోలీసశాఖ కృషి చేస్తోందని, వాటికి ఇతర శాఖలన్నీ సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టే దిశగా దృష్టి సారించాలని, గంజాయి ఒక సామాజిక దురాచారంగా తయారైందన్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కళాజాత బృందాలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు, వీటిపై అవగాహనా కల్పించేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, పాఠశాల విద్యార్థులకు ప్రార్థన సమయాలలో పలు సందేశాలతో అవగాహన కల్పించాలని, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ప్రతీ పట్టణ మండల, గ్రామ స్థాయిలో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం కలిసి మాదక ద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి - మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేకించి గంజాయి వివిధ మార్గాల ద్వారా రవాణాలో ఉందని, వాటిపై పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు నిఘా పెట్టి నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ఇతర శాఖలనుండి కూడా సహకారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల రవాణా మరియు ఉత్పత్తి చేయడం చట్టవ్యతిరేకమైన చర్య అని, జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఈ మాదకద్రవ్యాల సరఫరా ఎక్కువగా ఉన్నదని అటువంటి ప్రాంతాల్లో పోలీసు శాఖ ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందని, ఇట్టి చర్యలకు పాల్పడిన వారు కఠినంగా శిక్షించ బడుతారని తెలిపారు. ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు ఈ మాదకద్రవ్యాల బానిసై తమ ఉన్నత భవిష్యత్తును నాశనం చేసుకోరాదని కోరారు. అదే విధంగా గంజాయికి బానిసైన వారి కోసం మెడికల్ విభాగం ఆధ్వర్యంలో డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి వినయోగం ఎక్కడ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతీ పాఠశాలలో,కాలేజీల్లో మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవో లు కృష్ణవేణి, గణేష్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, జిల్లా టి.బి. కంట్రోల్ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ట్రైబల్ వేల్ఫేర్ డి.డి దేశీరాం, డి.ఐ.ఈ.ఓ మాదార్ ,బి.సి డెవేలప్మెంట్ అధికారి నరసింహస్వామి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ లీల, విద్యశాఖ అధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల

# దోపిడీని అడ్డుకోండి

**చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం**

**బీఆర్ఎస్ పొలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీల్లు నములుతుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి20:** కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, దిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు

## వీధి కుక్కల దాడిలో

# బలైన గొర్లు

**పట్టించుకోని ప్రభుత్వం**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**పలుమార్లు పేపర్లో వచ్చిన పట్టించుకోని అధికారులు**

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 20**

పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఆవుల పుల్లయ్య అతని యొక్క గొర్లు తెల్లవారుజామున వీధి కుక్కలు బలయినాయి సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని లబోదిబోమంటూ తలకాయ పట్టుకొని ఏడుస్తున్న గొర్ల పెంపకదారుడు ఆవుల పుల్లయ్య గతంలో ఎన్నోసార్లు పేపర్లో వచ్చిన గాని పట్టించుకోని అధికారులు అధికారుల నిర్లక్ష్యం వలన గొర్ల కాపరికి లక్ష రూపాయల నష్టం వాటిల్లింది వీధి కుక్కలను చూసి జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు గ్రామాల్లో పలుసార్లు ఎంతో మందిని కరిచిన కానీ అధికారులు చోద్యం



చూస్తున్నారు తప్ప వీధి కుక్కలను వదిలించుకునే పరిస్థితి లేక గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. పట్టణాలలో గ్రామాలలో బయటికి వెళ్లాలంటే ప్రజలు కర్ర లేనిదే బయటికి వెళ్లలేని పరిస్థితి కుక్కలను చూసి భయపడాల్సిన రోజులు వచ్చినాయి కానీ అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నిరుత్తన విధంగా చోద్యం చూస్తూ మాకేందిలే అని పట్టించుకోకుండా ఉన్నారు.

ప్రజల ప్రాణాలను వీధి కుక్కలకు వదిలేశారు ఇది ఇలానే కొనసాగితే రానున్న రోజులలో ప్రజల కంటే వీధి కుక్కలు ఎక్కువ అవుతాయి

# స్వేచ్ఛ ప్రజాస్వామిక హక్కులను వెంటనే అమలుపరచాలి

**పోడు భూములన్నింటికీ వెంటనే పట్టాలు ఇవ్వాలి**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ బూర్కా వెంకటయ్య**

**ఆరు గ్యారంటీల అమలు కోసం**

**చలో హైదరాబాద్ కు భారీగా తరలిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ శ్రేణులు**



**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫిబ్రవరి. 20**
సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలని అమలు చేయాలని, ఏడవ గ్యారంటీ స్వేచ్ఛ ప్రజాస్వామిక హక్కులను వెంటనే అమలుపరచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ బూర్కా వెంకటయ్య అన్నారు.గురువారం కొత్తగూడ,గంగారం మండలాల నుండి భారీగా చలో హైదరాబాద్ కార్యక్రమం కి తరలి వెళ్లిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ శ్రేణులు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ బూర్కా వెంకటయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు ఏడవ గ్యారెంటీ స్వేచ్ఛ ప్రజాస్వామిక హక్కులను వెంటనే అమలు చేయాలని కోరుతూ కౌలు రైతులతో సహా రైతులందరికీ ఎకరానికి 15వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు యాట 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు అరుహులైన పేదలందరికీ ఇవ్వాలని, లేబర్ కోడ్స్ నూతన వ్యవసాయ చట్టాలు నూతన నేరచట్టాలను రద్దు చేసి,పోడు భూములన్నింటికీ వెంటనే పట్టాలు ఇవ్వాలి,బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేసి, కుట్ర కేసులు అన్నిటిని ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను హత్యలను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీనాయకులు యుగంధర్, రాజమల్లు, జక్కుల సమ్మయ్య, భూక్య పూర్ణచందర్, జామ్లా, చల్ల మహేందర్, బిచ్చు, బంగారు లక్ష్మయ్య, ముస్మి ఉప సర్పంచ్ పూనెం మోహన్ రావు, ఈసం జగ్గారావు, మొల్కం పోతక్క, స్వప్న, లక్ష్మి, సంధ్య, ఈసం వెంకన్న, పిట్టల దేవేందర్, రాసమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటకి యూరియాను సరఫరా చేయడంలో విఫలమైన అధికారులు

**తొర్రూరు ఆర్డీవో కి వినతి పత్రం**

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 20**
తొర్రూరు మండలంలోని ఆర్డిఓ ఆఫీసులో ఈరోజు జరిగిన సిపిఐ ఎంఎల్ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో యాసంగి పంటకి వరి రైతులకు అవసరం అగు యూరియా ను సరఫరా చేయటంలో అధికారులు పూర్తిగా విఫలమైనరని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నేడు తొర్రూర్ ఆర్డీవో ఆఫీసులో నిరసన తెలియజేసి అనంతరం వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వరి రైతులు యూరియా అందక రోజులకొద్దీ పడిగాపులు పడుతుంటే వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. యాసంగి వరి సాగు భూమి లెక్కలు జిల్లా వ్యవసాయ అధికారి వద్ద లేవా అని ప్రశ్నించారు. ముందస్తు ప్రణాళికతో కావలసిన యూరియా తెప్పించటంలో విఫలమైన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేశారు. ఒక్క తొర్రూర్ మండలంలోనే 3000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటే కేవలం టన్నుల యూరియాను 1500 తెప్పించటం ఆ శాఖ అధికారుల బాధ్యత రాహిత్యానికి నిదర్శనం అని అన్నారు. జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరారు. యుద్ధ ప్రాతిపదికన యూరియాను రైతన్న గారికి అందించకపోతే ఉద్యమాన్ని



తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరతను సృష్టి చూస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి సెగ్గం యాకయ్య, అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ నాయకులు గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య మంచే ఐలయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. స్పందించిన జూనియర్ అసిస్టెంట్ జిల్లా లకు పంపిస్తానని హామీ ఇచ్చారు.

# ఏసిఎస్ఎఫ్, తొర్రూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

**డివిజన్ అధ్యక్షుడు జి .డేవిడ్ రాజ్**



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 20**
తొర్రూరు డివిజన్ కేంద్రంలోని, గుర్తూరు గ్రామం నందు, ఫిబ్రవరి ,20, గురువారం రోజున, , ఏసి. ఎస్.ఎఫ్, తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు, జి. డేవిడ్ రాజ్ అధ్యక్షతన, మహబూబాబాద్ జిల్లా, ఏసి.ఎస్.ఎఫ్, ఫెలోషిప్,, ఫౌండర్, జీ.వి, ఇజ్రాయిల్, ట్రెజరర్, ఆనందరావు, జనరల్ సెక్రటరీ,ధర్మారపు డేవిడ్ రాజ్ జిల్లా నాయకులు, ప్రభాకర్, విక్టర్ ఫాల్, ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన, ఏసి.ఎస్.ఎఫ్, నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, రేవ: డి. డేవిడ్ రాజ్, తొర్రూరు డివిజన్, అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా, రెవ: కె.వి .పీటర్, కార్యదర్శి, పాస్టర్ కే ,డేవిడ్ రాజ్, ఉప కార్యదర్శి, పాస్టర్ డీ మహేందర్, కోశాధికారి, పాస్టర్ డి మహేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్, పాస్టర్ టి ఏసుదాస్, రేవ: సుకుమార్, ముఖ్య సలహాదారు, రేవ: సాల్మన్ , వీరు తొర్రూర్ డివిజన్ కు చెందిన వారు కాగా, పెద్దవంగర మండల, అధ్యక్షుడిగా, పాస్టర్ ఏ, విజయ్, గ్రామం, గంట్లకుంట, కార్యదర్శి, పాస్టర్ జి విజేందర్, గ్రామం కేశవపురం, కోశాధికారి, పాస్టర్ కుమార్, హౌ తాపురం,, దంతాలపల్లి మండల, అధ్యక్షుడు, రేవ: పి. యాకూబ్, మరిపెడ బంగ్లా అధ్యక్షులు, పాస్టర్ సతనియోల్, తొర్రూరు మండల, అధ్యక్షుడిగా, పాస్టర్ ,కే. ప్రవీణ్ నాయక్, గ్రామం, టిక్య తండా, కార్యదర్శి, పాస్టర్, ఈ, యాకూబ్, గ్రామం చింతలపల్లి,, కోశాధికారి, పాస్టర్, వి, తియోతి, గ్రామం గుర్తూర్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు, సత్యనాథన్, కార్యదర్శి, జి, ఏలియా, కోశాధికారి, సిహెచ్, నొవోహ, నరసింహుల పేట అధ్యక్షుడిగా, రేవ: బి, ప్రభుదాస్, కార్యదర్శి, జి. మోషే, చిన్నగూడూరు మండల అధ్యక్షుడిగా, పాస్టర్, జి ,అశోక్ పాల్,ను, ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా, తొర్రూరు డివిజన్ అధ్యక్షులు, డి. డేవిడ్ రాజ్, మాట్లాడుతూ, వివిధ పదవులలో ఉన్న, పాస్టర్, మిత్రులు, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యదర్శిలు కోశాధికారులు, ఇలా అనేక రకాల పదవులలో ఉన్న వారంతా, వారి వారి బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని, ఏసి.ఎస్.ఎఫ్, అభివృద్ధికి, మనమందరం కలిసి, కృషి చేయాలని, కోరారు, ఈ కార్యక్రమంలో, జిల్లా ఏసి,ఎస్,ఎఫ్, అధ్యక్షుడు, వివిధ కమిటీ సభ్యులు, పలు మండల, గ్రామాలకు చెందిన, సభ్యులంతా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు

**తొలి సమయం మహబూబాబాద్, ఫిబ్రవరి.20**
రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ఎంపీఓ, ఎం.పి.డి.ఓ లు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందుకుగాను సమస్యాత్మక ప్రాంతాల్లో పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరాలో సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ



కూడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నీటి పంపులు, మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలను నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.పి.ఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి, ఎం.పి.ఓ, ఎం.పి.డి.ఓ లు, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రాథమిక పాఠశాల మడిపల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 20**
తొర్రూరు మండలంలోని మడిపల్లి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటికాయల సురేందర్ ప్రధానోపాధ్యాయులు సిఆర్పి పికల్పన ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులు పోరాటాల ద్వారా హక్కుల సాధన

**ఏ ఐ టి యు సి కొత్తగూడెం రీజినల్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి19:**
సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు వేతనాల పెంపుదల,పెండింగ్ సమస్యల పరిష్కారం తదితర హక్కులను పోరాటాల ద్వారా సాధించుకోవడం సాధ్యమవుతుందని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-%ూ×ఖజ% కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు పిలుపునిచ్చారు. గురువారం నాడు కార్పొరేట్ లోని ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో గత అనేక సంవత్సరాలుగా చేసిన సమ్మెలు,పోరాటాలు,ఐక్య ఉద్యమాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం వేతనాలను పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, సింగరేణి యాజమాన్యం కూడా పట్టించుకోవడంలేదని విమర్శించారు.గత పోరాట అనుభవాలతో రాబోయే కాలంలో జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచుకోవడానికి,ఈఎస్ఐ కార్డులు సాధన కోసం, పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరించుకోవడానికి ఏఐటీయూసీ పోరాటాలకు సిద్ధమవుతుందని, అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సమాయత్వం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం చట్టబద్ధంగా రావలసిన వేతనాలు చెల్లింపు,సీఎంపిఎఫ్ అప్డేట్,అందరికీ సీఎంపిఎఫ్ అమలు, పేస్లిప్ లు ఇవ్వడము తదితర అంశాలు పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు జి రంజిత్,రాజు,చుక్కయ్య,కృష్ణమూర్తి, సుజాత,మణెమ్మ,సుశీల, వెంకటేశ్వర్లు,రాము,సాగర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చుకోవడం అదృష్టం

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**తొలి సమయం వనపర్తి ఫిబ్రవరి 19:**
మనిషి జీవితంలో సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం గొప్ప అదృష్టమని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గోపాల్పేట మండలం ఏదుల గ్రామానికి చెందిన సుఖేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డిల నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ముందుగా నరేందర్ రెడ్డి గృహప్రవేశానికి హాజరైన సత్యనారాయణ స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు అనంతరం సుఖేందర్ రెడ్డి గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే మాట్లాడారు కార్యక్రమంలో గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు ఇక శుభం కార్డు..

**గత బిఆర్ఎస్ అవినీతి నిరంకుశ, నియంత పాలన పై విచారణ పేరున ప్రభుత్వం జాప్యం చేయకుండా చిత్తశుద్ధిని నిరూపించు కోవాలి..**

**కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై ప్రైవేట్ కేసు వేసిన రాజలింగమూర్తి హత్యకుగురి, అడ్వకేట్ సంజీవ గుండెపోటు మరణంపై పలు అనుమానాలు,విస్తుపోతున్న తెలంగాణ సమాజం కాళేశ్వరం అవినీతి పై కేసులు వేసిన వారు చనిపోయినా, మాయం అయినా, హత్యగావించబడినా బిఆర్ ఎస్ ప్రభుత్వదోపిడీని తెలంగాణ సమాజం మరువదు గాక మరువదు**



**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ ఫిబ్రవరి20:**

"19 వ తారీకు బుధవారం జయశంకర్ భూపాలపల్లి లో సామాజిక కర్త రాజలింగమూర్తి నడి రోడ్డు పై అతిపాషవికంగా దారుణంగా సుపారి హత్యకుగురయ్యారు. ఆయన కాళేశ్వరం అవినీతి పై సామాజిక కార్యకర్తగా ప్రైవేట్ కేసు వేశారు. కేసు తుదితీర్పుకు రావడానికి ముందు రోజున్నే హత్య గావించబడ్డారు. ఈ కేసుకు సంబందించిన న్యాయవాది సంజీవ రెడ్డి 6నెలల ముందు గుండె పోటుతో మరణించారా లేక మెడికల్ ప్రయోగంతో కనిపించని కుట్రలు చేశారా అనే అనుమానాలకు తావు లేక పోలేదు అనే టాక్ నడుస్తోంది"

నిరంకుశ, నియంత దోపిడీ పాలకుల అవినీతిపై ప్రస్తుత ప్రభుత్వం కేసులు తోడింది, కాళేశ్వరం అవినీతి, ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేస్ లను ముందుకు తెచ్చింది, దాంతో తెలంగాణ సమాజానికి ప్రభుత్వంపై పౌర సమాజం, సామాజిక కార్యకర్తల్లో భరోసా కలిగింది బిఆర్ఎస్ ప్రభుత్వ దోపిడీ బాద్యులు కెసిఆర్ కేటీఆర్ హరీష్ కవిత తదితరులు జైలుకు పోవడం కాయం అనే సాంకేతాలు తెలాంగాణా సర్వత్రా ఆసక్తికరమైన చర్చలకు తవిచ్చింది..

టిఆర్ఎస్ దోపిడి విధానాన్ని తెలంగాణ సమాజం నిలువరించింది. ఓట్ల యుద్ధం చేసి కాంగ్రెస్కు పట్టం కట్టింది.మళ్ళీ పీఠం మెక్కిన కాంగ్రెస్ సంవత్సరకాలం దాటింది,పరిపాలన సాగిస్తోంది.. టిఆర్ఎస్ ప్రభుత్వం వందేళ్ళకు సరిపోను ఆర్థిక విధ్వంసం చేసింది, కనుక ప్రభుత్వం ఆర్థికంగా కష్టంగా ఉన్నది అనే అంశాన్ని ఉద్యమ రూపంలో తెలియజేయడానికి బదులు మళ్లీ తెలంగాణ సమాజాన్ని నిద్రబుచ్చుతూ కాలం గడుపుతూ పరుశమాటలతో కల్వకుంట కుటుంబాన్ని తూర్పార పట్టడమే పనిగా పెట్టుకున్నది అనే ఆరోపణలు మూటగట్టుకుంటుంది.ప్రజలకు వాస్తవాలను చెప్పడం లో వైపల్యం చెందింది, రోజు రోజుకు పలుచ పడుతోంది

**కాళేశ్వరం అవినీతి పై విచారణ పేరుతో ఆలస్యం అమృతం విషం అవుతుంది..**

భూపాలపల్లి లో సామాజిక కార్యకర్త హత్య, అనుమానస్పద గుండె పోటు మరణంతో మృతి చెందిన అడ్వకేటు సంజీవ రెడ్డి సంఘటనతో తెలంగాణ సమాజం లో ప్రస్తుతం ప్రభుత్వ పై అసహనం, అనుమానాలు గూడుకట్టుకొంటున్నాయి.పలు ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజలు అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి తెచ్చుకున్న ప్రభుత్వం అవినీతి బిఆర్ఎస్ బాద్యులను జైలుకు పంపిస్తుందా!పోరాటం చేసే సత్తా ఉన్నదా, పోరాటం చేసే వారికి భరోసా నిస్తుందా లేక దొరికిన కాడికి బరికి అదే దారిలో కత కంచికి అని పలాయణం చిత్తగిస్తుందా అనే ప్రశ్నలు సర్వత్రా వినపడుతున్నాయి. ప్రభుత్వం విచారణ పేరుతో కుటుంబ అవినీతి పై ఆలస్యం అమృతం విషం కూడా అవుతుంది అనేది గుర్తించుకోవాలి. బిఆర్ఎస్ భవన్ లో కేటీఆర్ ప్రసంగం బహుశా అదే చివరి ప్రసంగం అనే అనుమానాలకు తీవిస్తోంది.. గత రెండు నెలలలుగా కెసిఆర్ అమెరికాకు అడ్డా మారుస్తారు,కెసిఆర్ మిత్రురాలు శకుంతల పేరున న్యూయార్క్ లో ఇంటిని కొన్నారు. అని వార్తలు షికార్లు చేస్తున్నాయి.

అయితే తెలంగాణ సమాజం దృష్టిని బిఆర్ ఎస్ వైపుకు మల్లించడానికి బిఆర్ఎస్ భవన్ లో చివరి ప్రసంగం చేసారనే అనుమానాలకు తావిస్తోంది. బిడ్డ కవిత బీసీ మంత్రం జపిస్తోంది, అల్లుడు బీజేపీ వాసన పట్టొచ్చు, కొడుకు కేటీఆర్ బిఆర్ఎస్ ను వదులక పోవొచ్చును ఈ పరిణామం మొత్తంగా తెలంగాణ లో బిఆర్ఎస్ కు శుభం కార్డు పడడం కాయం గా తెలుస్తోంది.

**"కేసులు వేసిన వ్యక్తులు ఒక్కొక్కరు మాయం అయినా, హత్యలకు గురైన, మిస్సింగ్ హత్యలకు గురైన,న్యాయస్థానల్లో ఉండే వెసులుబాటును దుర్వినియోగం చేసుకుని తప్పించు కున్నా అమరవీరుల ఆకాంక్షలకు విరుద్ధపాలన కొనసాగించిన దోపిడీ నిరంకుశ నియంత కెసిఆర్ కల్వకుంట్ల పాలనను తెలంగాణ సమాజం మరువదు! మరువదు! మరువదు...అని తెలంగాణ సర్వత్రా బలమైన అభిప్రాయాలు కొనసాగుతున్నాయి"**

# నాణ్యమైన విద్య అందించడం తప్పా...

**- నరేందర్ రెడ్డిపై దుష్ప్రచారం గిట్టని వారి పనే..**

**- పట్టభద్రుల ఎన్నికలకు కులాలతో సంబంధం లేదు - నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**తొలి సమయం కరీంనగర్, ఫిబ్రవరి, 20**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిపై సామాజిక మాధ్యమాల వేదికగా కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని గౌడ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, జడ్పిటిసి మాజీ సభ్యుడు పులి లక్ష్మీపతి గౌడ్, జడ్పిటిసి మాజీ సభ్యుడు, మాల మహానాడు సిరిసిల్ల జిల్లా కన్వీనర్ బొలుమాల శంకర్, కురుమ సంఘం సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు, సెస్ మాజీ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం స్థానిక వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యారంగంలో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు ఎన్నో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాయన్నారు. ఉత్తర తెలంగాణ విద్యార్థులు ఉన్నత విద్య కోసం విజయవాడ, గుంటూరు లాంటి పట్టణాలకు తరలి వెళ్లే పరిస్థితుల నుండి స్థానికంగా విద్యనభ్యసించే పరిస్థితిని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలు కల్పించాయన్నారు. విద్యాసంస్థల ఏర్పాటుకు నరేందర్ రెడ్డి ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం ఆశించలేదని, సంస్థల ఏర్పాటు కోసం స్థలాలు కోరలేదని తెలిపారు. గ్రామీణ వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన ఆయన ట్యూషన్లు చెప్పే స్థితి నుండి ఉత్తర తెలంగాణకే పరిమితం కాకుండా,ఇతర రాష్ట్రాలలోనూ విద్యాసంస్థలు నెలకొల్పే స్థాయికి ఎదిగారన్నారు.ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదివిన వేలాదిమంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన విషయాన్ని గుర్తు చేశారు. అంకితభావం, నాణ్యమైన విద్య ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఎదుగుదలకు ముఖ్య కారణం అన్నారు. ఈనెల 27న జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో విద్యావంతుడు, విద్యావంతుల పరిస్థితులు తెలిసిన నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో




గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు నరేందర్ రెడ్డి ఆశించి భంగపడినప్పటికీ, పార్టీ నిర్ణయానికి కట్టుబడి నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేస్తూ వచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున పార్టీ అభ్యర్థిని గెలిపించు కుంటే, సమస్యలపై నిలదీసే అవకాశం పట్టభద్రులకు కలుగుతుందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కులాలకు సంబంధించింది కాదని వారు చెప్పారు. మేధావులు ఈ విషయాన్ని ఆలోచించాలన్నారు. గత ఎన్నికల్లో జీవన్ రెడ్డిని గెలిపించిన మాదిరిగానే ఈ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాము నాలుగు ఉమ్మడి జిల్లాలు పర్యటించామని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల నుండి అనుహ్య మద్దతు లభిస్తున్నదన్నారు. అన్ని రాజకీయ పార్టీలలో విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. కేవలం ఆల్ఫోర్స్ అధినేత విషయంలో కొందరు పని కట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని హితవు పలికారు.

# సేవాలాల్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ సేవాలాల్ జయంతి అధ్యక్షులు**

**తొలిసమయం జనగామ ఫిబ్రవరి. 20.**

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని సేవాలాల్ జయంతి అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. జనగామ ఆర్డిఓ గోపి సూచన మేరకు శుక్రవారం అధికారికంగా జరుగనున్న సేవాలాల్ జయంతి వేడుకల విజయవంతం చేయాలని సంత్ సేవాలాల్ ఉత్సవ కమిటీ నాయకులతో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ..సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవం అని రాజకీయాలకతీతంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని శుక్రవారం ఉదయం 9:00 గంటలకు జనగామ నెహ్రూ పార్క్ నుండి ఎస్ ఎం ఆర్



గార్డెన్ వరకు ర్యాలీగా బయలుదేరి10:00 గంటలకు శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార కార్యక్రమం ముగించిన అనంతరం సభ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జనగామ జిల్లా ముఖ్య నాయకులు పాల్గొంటారు కావున ఈ సమావేశానికి తర్వాత సేవాలాల్ కమిటీ తరపున అన్నదానం కలదు కావున బంజారా ముద్దుబిడ్డలు అన్నదమ్ములు అక్క చెల్లెలు మరియు అన్ని మండలాల ప్రజాప్రతితులు కదిలి రావాలని మరియు జనగామ మున్సిపాలిటీ ఉన్న బంజారా ఉద్యోగస్తులు మరియు బంజారా సంఘం నాయకులు సమావేశానికి విజయవంతం చేయగలరని కోరారు.

# విద్యార్డులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**


**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫిబ్రవరి. 20**



విద్యార్డులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ లు, ఎం.పి.డి.ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా లోని అన్ని సంక్షేమ వసతి గృహాలను రానున్న మూడు రోజులు హాస్టళ్ళ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ ల సమన్వయంతో విస్తృతంగా సందర్శించి రోజు వారీ నివేదికలను అందజేయాలి.ఇందులో భాగంగా హాస్టళ్ళలో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి వండే భోజనం శుచిగా శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల మెరుగైన భోధనకు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఖచ్చితమైన మెనూ పాటించాలని, నిత్యావసరాల సరుకుల యొక్క నాణ్యతలను పరీక్షించాలని అన్నారు పారిశుద్ధ్య సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో సాంక్షన్ అయి ఉన్న పనులను ఏజెన్సీ వారితో మాట్లాడి పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల దృష్ట్యా సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులు 100% హాజరు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులలో వెనుకబడి ఉంటే వారిని గుర్తించి నిపుణులతో ప్రత్యేక శ్రద్ధతో చదువు చెప్పించాలన్నారు.జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో చదివే విద్యార్థులందరూ 100% ఉత్తీర్ణత సాధించే విధంగా అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు రాత్రి వేళల్లో బస చేసి విద్యార్థుల యొక్క సమస్యలను ప్రత్యేకంగా విని, వారితో మాట్లాడి వారి ఆరోగ్యంపై వివరాలను కనుగొని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు.అదేవిధంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు సంక్షేమ హాస్టల్లో మండల స్థాయి సమావేశాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఆదరపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్స్ కు సరఫరా చేసే నిత్యవసర సరుకుల ఏజెన్సీ వారితో మాట్లాడి నాణ్యమైన సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కచ్చితంగా హాస్టల్లో ఉండి విద్యార్థులను ఉదయం 5 గంటలకు మేల్కొల్పి చదివే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈ సమావేశంలో సంక్షేమ హాస్టళ్ళ స్పెషల్ అధికారులు జడ్పీ సీఈవో పురుషోత్తం డిఆర్డిఓ మధుసూదన రాజు, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, ఏ డి సర్వే లాండ్స్ అధికారి నరసింహమూర్తి డి హెచ్ ఓ మరియన్న, డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశిరాం, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, బీసీ డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, డిఎం సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, మండలాల హాస్టళ్ళ స్పెషల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్న్ షిప్ నకు కేంద్ర ప్రభుత్వం దరఖాస్తుల ఆహ్వానం

**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫిబ్రవరి. 20.**




ఇంటర్న్ షిప్ పథకం కింద నెలవారీ భత్యాన్ని అందించడానికి అర్హులైన విద్యార్థుల నుండి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కేంద్ర కార్పోరేట్ వ్యవహారాల మంత్రింత్వ శాఖ ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండో దశకు నోటిఫికేషన్ వెల్లడించింది. 21 నుండి 24 ఎల్ల లోపు వారు మార్చి 11 లోపు **pminternship.mca.gov.in** వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.ఈ ఇంటర్న్ షిప్ కు ఎంపికైన విద్యార్డులకు ఏడాదిపాటు నెలకు రూ.5 వేల చొప్పున, ఒక్కసారి సాయం కింద రూ.6 వేలు అందజేస్తారు. 12 నెలల వ్యవదిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని, దరఖాస్తుదారుల కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదని ఎస్.ఎస్.సి ఇంటర్, ఐ.టి.ఐ పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ కలిగి ఉండి కుటంబ ఆదాయం రూ. 8 లక్షలలోపు ఉండాలని, యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇదో సువర్ణావకాశం అని పరిశ్రమల శాఖ డైరెక్టర్ మల్సూర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 1800 11 6090 టోల్ ఫ్రీ నెంబర్ లో లేదా **pminternship.mca,gov.in** ని సందర్శించాలని పేర్కొన్నారు.

## నిక్మా హెల్త్ కేర్ సెంటర్ తనిఖీ

**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫిబ్రవరి. 20.**

నిక్మా హెల్త్ కేర్ సెంటర్ ( వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ ) మహబూబాబాద్ తనిఖీ చేసిన డాక్టర్ ప్రమీల డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ.డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశాల మేరకు గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల నిక్మా హెల్త్ కేర్ సెంటర్ ని తనిఖీ చేసి హాస్పిటల్ రికార్డ్స్ ను పరిశీలించుతూ ఇన్ పేషెంట్స్ వివరాలను,రిజిస్టర్ ఔట్ పేషెంట్స్ రిజిస్టర్, పేషెంట్స్కిస్తున్న సేవలను గురించి, ల్యాబ్ పరీక్షల అన్ని రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు, గీత పాల్గొన్నారు.



# తెలంగాణకు విద్యాశాఖ మంత్రిని నియమించడంలో రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం

### ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 19**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం ఓ ప్రత్యేక శాఖను నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రయాణం చేస్తున్నాడని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం భద్రాచలం జూనియర్ కళాశాల విద్యార్థులు పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివప్రశాంత్ అధ్యక్షత వహించగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటున్నది అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిథిలావస్థలో బిల్డింగులు, అద్య భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కొట్టుమిట్టాడుతుంటే ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వ చేయూత ఏమాత్రం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ విద్యాసంస్థల నిర్వహణకు ఉద్యోగుల జీతపత్యాలకు కూడా సరిపోని స్థితి ఉన్నదని ఈ సందర్భంలో ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే కొత్త సీసాలో పాత సార చందంగా విద్యార్థులకు పాత సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త సమస్యలు తోడై స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. అంతేకాకుండా సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయకుండా వేల కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి విద్యార్థులకు మొండి చేయి చూపిస్తున్నారని తెలిపారు. విద్యారంగంలో కొంతమేరకైనా సమస్యలు పరిష్కరించబడాలి అంటే కొఠారి కమిషన్ సూచించిన మేరకు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల చిత్తశుద్ధి చాటుకోవాలని వారి డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నూతన ముసాయిదాను ప్రవేశపెట్టి వీసీల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి అధికారాలు లేకుండా కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించే వ్యక్తులను వైస్ ఛాన్సలర్ గా నియమించి విశ్వవిద్యాలయాలలో హిందుత్వ ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు కుట్రలో భాగంగానే నూతన ముసాయిదాను తీసుకొచ్చిందని దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఖండించి చేతులు దులుపుకోవడం కాకుండా అడ్డుకోవాలని వారు సూచించారు. అమెరికాలో భారత విద్యార్థులపై ట్రంప్ దుశ్చర్యలను ఖండించాలని, భారత పౌరుల చేతులకు సంకెళ్లు వేసి అవమానపరుస్తుంటే దేశ ప్రధాని మోడీ ఎందుకు నోరు తెరవడం లేదని వారు ప్రశ్నించారు. భారత పౌరులు అవమానానికి గురికాకుండా గౌరవంగా దేశానికి తరలించే చర్యలు చేపట్టాలని మోడీని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరెంటు కోత, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

**- వ్యవసాయ రంగానికి నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ నిరంతరం అందించాలి - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**




**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి. 20:**

ఫిబ్రవరి 20 న కొమరారం, పోలారం, సబ్ స్టేషన్ ముందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కొమరారం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించి అధికారులకు మెమోరాండం ఇచ్చారు . అనంతరం ధర్నాను ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు ఇల్లందు మండల నాయకులు వజ్జ వీరభద్రం లు అధ్యక్షతన ఏ ఐ యు కె ఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు అజ్మీర బిచ్చ,శ్రీరామ్ కోటన్న మండల నాయకులు జూకంటి గాంధీ, వాంకుడోత్ శంకర్ లు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్తు ని ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేడు కరెంటు కోత లో వోల్టేజి సమస్యలతో రైతాంగం సతమతమవుతున్నారని లో వోల్టేజ్ సమస్య మూలాన ఎన్నో మోటర్లు కాలిపోవడం జరుగుతుందని జరుగుతుందని కోతమూలాన కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితులలో రైతాంగం మోటార్ల వద్దని రేయి పగులు అనేది లేకుండా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నో ఆశలు పెట్టుకొని తమ రక్తాన్ని చెమటగా చేసి పంటలు పండిస్తున్న రైతన్న ఎన్నో అవస్థలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా కార్పొరేట్ కంపెనీలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తును ఇస్తున్నదనీ అన్నారు. వ్యవసాయ రంగానికి నాణ్యమైన త్రి ఫేస్ విద్యుత్ నిరంతరం ఇచ్చే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందనీ అన్నారు. ఇప్పటికైనా రైతుల పడుతున్నటువంటి ఇబ్బందులను కరెంటు కోత, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తూ వ్యవసాయ రంగానికి నిరంతరం నాణ్యమైన త్రీఫేస్ విద్యుత్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వని ఎడల జిల్లా స్థాయి ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల నాయకులు,బుర్ర లక్ష్మయ్య, ఇస్లావత్ కోటేష్,ధరావత్ దేవా,కోరం ముత్తక్క,పి వై ఏల్ మండల అధ్యక్షులు అజ్మీర ప్రభాకర్ ప్రాంతీయ కమిటీ గ్రామ కమిటీ నాయకులు చందావత్ బాలు. గడ్డం రవి. కోడి కృష్ణ. భూక్య పాషా. కుంజ సమ్మన్న. తనకం సత్యం. గుగ్గులోత్ బద్రు. కాంపాటి జగ్గులు. కాంపాటి ఎల్లెందర్. భయ్యా వెంకన్న. అజ్మీరా పవన్. కాంపాటి సందీప్. అజ్మీర రాంజీ. పల్లె రాములు. గూగులోతు వినోద్. ధరావత్ హరిలాల్. జాటోత్ బిక్క. మోడం రాంబాబు. తేలే లక్ష్మయ్య. వల్లోజు చంద్రశేఖర్ పి వై ఏల్ మండల నాయకులు. బండి నారాయణ. మోడం సంపత్. ఇర్ప రామ చుక్కయ్య. ఈసాల బాబు. బానోతు వీరన్న. భూక్య కిషన్. బొల్లె మహేందర్. జరపల బాబురావు. అజ్మీరా పెద్ద సక్రం. బానోత్ జగ్గు. బొల్లం రామలింగం. రాసాల విక్రం. బొల్లం శ్రీను. అజ్మీర సక్రాం. మూడు మంజీలాల్. వాంకుడోత్ హరిలాల్. బాదావత్ లచ్చిరాం. భూక్య చిన్న. తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ఎంపీఓ, ఎం.పి.డి.ఓ లు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో ప్రత్యేక సమావేశం**

**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఫిబ్రవరి. 20.**



రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి ఎంపీఓ, ఎం.పి.డి.ఓ లు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందుకుగాను సమస్యాత్మక ప్రాంతాల్లో పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటి ఎద్దడిని నివారించాలన్నారు. వేసవి కాలంలో నీటి సరఫరాలో సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపై దృష్టి పెట్టి ఎక్కడ కూడా త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా నీటి పంపులు, మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలను నీటి సరఫరా అధికారులు సందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ పురుషోత్తం, డి.పి.ఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఈ.ఈ కృష్ణారెడ్డి, ఎం.పి.ఓ, ఎం.పి.డి.ఓ లు, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్.బి.ఎస్.కే ఆధ్వర్యంలో

# విద్యార్థులకు కంటి పరీక్షలు



**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి 20:**

రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే) %వీను%- 2,4 టీం ల ఆధ్వర్యంలో గురువారం వనపర్తి మండల పరిధిలో గల చిట్యాల,నాగవరం ఎం.జె.పి లు,జడ్పీ.హెచ్.ఎస్,మైనార్టీ స్కూల్ లలో 6,7,8,9 తరగతులు చదువుతున్న 100 మంది విద్యార్థుల ను వనపర్తి జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ఆర్.బి.ఎస్.కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పరిమళ లు హాజరైనారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి కి వైద్య పరీక్షలు నిర్వహించి ఏ విధమైన లోపాలు కనిపించిన వారికి చికిత్స అందించాలని ఆర్.బి.ఎస్.కే సిబ్బందికి సూచించారు. ఆరోగ్యపరంగా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరిస్తూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డా" శ్రీధర్,ఆర్.బి.ఎస్.కే ఎం.హెచ్.టి 2,4 టీం ల సిబ్బంది డా".స్వప్న,డా" రఘు,డా" మతిన్, ఫార్మసిస్టులు శ్రీవిద్య, ఫైజాశబ్నం,పీ.ఎం.వో మురళి, ఏ.ఎన్.ఎం లు లక్ష్మి,విజయ తదితరులు ఉన్నారు.

### వేములవాడలోని డబల్ బెడ్ రూమ్ కాలనీ

# వాసులపై దాడిని కండించాలి

**దాడిచేసినవారిని కఠినంగాశిక్షించాలిలి. న్యూడెమోక్రసీ**

**తొలిసమయం, ఇల్లందు, ఫిబ్రవరి. 20:**



ఇల్లందు మండలం చల్ల సముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని వేములవాడ గ్రామంలో గల కెసిఆర్ డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులపై, కాంగ్రెస్ నాయకుడు, ప్రభుత్వ అధికారుల ముఖ్యంగా మహిళలపై నానా దుర్భాషలాడుతూ మహిళలనేది కూడా చూడకుండా దాడి చేయడాన్ని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ముకుందాపూరం ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. రేవంతు రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గత ప్రభుత్వం. అనేక భూకబ్జాజాలకు పాల్పడిందని తమ ప్రభుత్వం అదికారంలొకి రాగానే కబ్జాకు గురైన ప్రభత్వభూమిని. స్వాధీనం చేసుకుంటామని , అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలొకి వస్తే, భూకబ్బజాలకు పాల్పడినవారు ఏంతటివారినైనా కఠినంగా శిక్షింస్తామన్నారు . చెప్పిన కాంగ్రేసు ఈ రొజు యదేచ్చాగా అదికారంను అండసూచుకొని తన అనచరగణంతో పట్టపగలు కనీసం మహిళలనేది మరచి దాడులు చేస్తుంది అన్నారు . ప్రజలను భయకంపితలను గురిచేయడం మంచిది కాదు అన్నారు. ఇలాంటి ఘటనలను అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకతీతంగా ముఖ్తఖంఠముతో ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అన్నారు.

# టీచర్ల సమస్యలపై ఉద్యమించేది బీజేపీ పార్టీ నే

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు గూగులోతు స్వరూప**

**రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడగలిగే ఏకైక వ్యక్తి పి. సర్వోత్తం రెడ్డి మాత్రమే**

**భారతీయ జనతా పార్టీగెలుపే లక్ష్యంగా భాజాపా నాయకులు ప్రచారం**

**తొలిసమయం మహబూబాబాద్ కొత్తగూడ మండలం ఫిబ్రవరి. 20.**




టీచర్ల సమస్యలపై ఉద్యమించేది బీజేపీ పార్టీ నే అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు గూగులోతు స్వరూప అన్నారు. గురువారం కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో స్థానిక బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ -వరంగల్ - ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు గూగులోతు స్వరూప ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గూగులోతు స్వరూప మాట్లాడుతూ ఋఉపాధ్యాయుల సమస్యలపై కొట్లాడే బీజేపీ అభ్యర్థి ని గెలిపించాలని కోరుతూ రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు చేసే విధంగా బీజేపీ పార్టీ ఉద్యమిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడగలిగే ఏకైక వ్యక్తి పి. సర్వోత్తం రెడ్డి మాత్రమే అని కాబట్టి ఈ నెల 27న జరగబోయే ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులిసర్వోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి మురళి, ప్రధాన కార్యదర్శిలు తోటకూర మధు, బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, కొట్టె శ్రీనివాస్ గూగుల్ వద్దు స్వామి నాయక్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101